# పాలిటీ అండ్ గవర్నెన్స్

## క్రిమినల్ లా (సవరణ) బిల్లు 2018

12 సంవత్సరాల లోపు బాలికలపై అత్యాచారం చేసే వాళ్ళకు మరణశిక్ష విధించే క్రిమినల్ లా (అమెండ్‌మెంట్) బిల్లు 2018కు జులై 30న లోక్‌సభ ఆమోదం తెలిపింది.

**ముఖ్యాంశాలు:**

- ఉత్తరప్రదేశ్‌లోని ఉన్నావ్ ప్రాంతంలో ఒక మహిళపై జమ్మూకాశ్మీర్‌లోని కథువాలో మైనర్ బాలికపై అత్యాచారం మత్య జరిగిన నేపథ్యంలో 2018 ఏప్రిల్ 21న విధించిన క్రిమినల్ లా (అమెండ్‌మెంట్) ఆర్డినెన్స్ స్థానంలో ఈ నూతన బిల్లును ప్రవేశపెట్టారు.
- ఇందుకోసం భారతీయ శిక్షాస్మృతి, సాక్ష్యాధారాల చట్టం, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సెస్ యాక్ట్ (పోక్సో) చట్టాలకు పలు సవరణలు చేయనున్నారు.
- పిల్లలపై లైంగిక దాడులకు పాల్పడితే మరణశిక్ష విధించొచ్చు అనే కొత్త నిబంధన పోక్సో చట్టంలో ప్రవేశపెడతారు.
- పోక్సో చట్టం ప్రకారం అత్యాచార దోషులకు కనిష్టంగా ఏడేళ్ళు జైలుశిక్ష, గరిష్టంగా జీవిత ఖైదు విధించే అవకాశం ఉంది.
- అత్యాచార బాధితురాలు చనిపోయినా, అచేతనంగా మారినా దోషులకు మరణదండన విధించేలా పోక్సో చట్టంలో నిబంధనలు మార్చారు.

**క్రిమినల్ లా అమెండ్‌బిల్లు 2018లోని ముఖ్యాంశాలు:**

- 12 ఏళ్ళలోపు చిన్నారులపై అత్యాచారానికి పాల్పడిన వారికి నేర తీవ్రత మేరకు మరణదండన విధించే అధికారం కోర్టులకు ఉంటుంది.
- 16 ఏళ్ళలోపు బాలికలపై అత్యాచారం చేస్తే ఇప్పటివరకు ఉన్న కనిష్ట జైలు శిక్షను 10 ఏళ్ళ నుంచి తాజాగా 20 ఏళ్ళకు పెంచారు.
- ప్రస్తుత చట్టాల ప్రకారం మహిళలు యువతులపై అత్యాచారం చేసిన దోషులకు ఏడేళ్ళ కఠిన కారాగారశిక్ష విధించొచ్చు. ఈ శిక్షను ఏడేళ్ళ నుంచి పదేళ్ళకు పెంచాలని ప్రతిపాదించారు. కేసు తీవ్రతను బట్టి జీవిత ఖైదు కూడా విధించవచ్చు.
- వీటితోపాటు అత్యాచార కేసుల విచారణకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ఏర్పాటు, దర్యాప్తు పూర్తి చేసేందుకు స్పష్టమైన గడువు వంటి ఎన్నో చర్యలు తీసుకొనేలా ప్రతిపాదించారు.

# ఆర్థికాంశాలు

## ఆర్థిక వ్యవహారాల విభాగానికి సిఆర్ఐఎఫ్

సెంట్రల్ రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (సిఆర్ఐఎఫ్) పరిపాలనా నియంత్రణను ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక వ్యవహారాల విభాగానికి బదిలీ చేశారు.

- ఇప్పటివరకు ఇది రోడ్డు రవాణా-రహదారుల మంత్రిత్వ శాఖ పరిధిలో ఉంది.

**నేపథ్యం:**

- గత దశాబ్దిన్నర కాలంగా ప్రతిష్టాత్మక రహదారి ప్రాజెక్టులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించడానికి సిఆర్ఎఫ్ పెద్ద ఆదాయ వనరుగా ఉంది.
- పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీతోపాటు ప్రాథమికంగా 'సెస్'ను విధించే విధంగా 2000 సంవత్సరంలో సిఆర్ఎఫ్‌ను ప్రారంభించారు.
- 2018 బడ్జెట్‌లో సెంట్రల్ రోడ్ ఫండ్ యాక్ట్ 2000ను సవరించి సెంట్రల్ రోడ్ ఫండ్ పేరును సెంట్రల్ రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (సిఆర్ఐఎఫ్)గా మార్చారు.
- విద్యాసంస్థలు, వైద్య కళాశాలలుతోపాటు సామాజిక అవస్థాపనా సౌకర్యాలు, రైల్వే అవస్థాపనా సౌకర్యాలు, జలమార్గాలు వంటి అవస్థాపనా ప్రాజెక్టుకు కూడా ఆర్థిక సహాయం చేసేలా ఈ సవరణను చేశారు.

# జాతీయాంశాలు

## అసోం 'ఎన్ఆర్సి'

జాతీయ పౌర చట్టం ముసాయిదాను 1971కి ముందు అసోం పౌరులుగా రుజువు చేసుకున్న వారితో కలిపి విడుదల చేశారు. దీనిలో డి-వోటర్లను మినహాయించారు.

**డి-వోటర్:**

- సందేహాస్పదం (డ్యుబియస్/డౌట్‌ఫుల్) అనే దానికి సంక్షిప్తరూపం.
- సరైన పౌరసత్వ పత్రాలు చూపించకపోవడంతో ప్రభుత్వంచే తొలగించబడిన వర్గం.
- ఎన్ఆర్సి ప్రక్రియ కాలంలో 2.48 లక్షల మంది డి-వోటర్ల గుర్తింపు పొందారు.

**ముఖ్యాంశాలు:**

- ఈ ముసాయిదా నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్‌లో అసోంలోని 3.29 కోట్ల దరఖాస్తుదారుల్లో 40 లక్షల మందికి పైగా తిరస్కరణకు గురయ్యారు.
- ముఖ్యంగా బంగ్లాదేశ్ నుండి అక్రమంగా తరలివస్తున్న వలసదారులను అరికట్టేందుకు ఈ ఎన్ఆర్సి ప్రక్రియ మొదలుపెట్టారు.
- 1951లో తొలిసారిగా పౌరులను వారి గృహాలను కుటుంబాలను నమోదు చేసేందుకు ఎన్ఆర్సిని ప్రచురించారు.

# శాస్త్ర-సాంకేతికాంశాలు

## డీప్ ఓషియానిక్ మిషన్

భూవిజ్ఞానశాస్త్ర మంత్రిత్వ శాఖ రూ.8000 కోట్ల విలువైన డీప్ ఓషియన్ మిషన్‌కు ప్రణాళిక రూపొందించింది.

- భారతదేశ సముద్ర అన్వేషణ సామర్థ్యాన్ని బలోపేతం చేసేందుకు దీనిని ప్రతిపాదించారు.

**ముఖ్యాంశాలు:**

- ఈ మిషన్ ప్రధానంగా దృష్టిసారించే అంశాలు.
  - డీప్-సీ మైనింగ్ (సముద్రగర్భంలో తవ్వకాలు)
  - సముద్ర వాతావరణ మార్పులపై సలహాపూర్వక సేవలు

- నీటి అడుగున వాహనాల ఏర్పాటు
- నీటి అడుగున రోబోటిక్ సంబంధిత సాంకేతికతలు.

❖ డీప్ ఓసియన్ మిషన్‌లో రెండు కీలక ప్రాజెక్టులు రూపొందించబడ్డాయి.
  1. సముద్ర తరంగాల శక్తి ద్వారా డిశాలినేషన్ ప్లాంట్ (లవణ నిర్మూలన కేంద్రం)
  2. కనీసం 6000 మీటర్ల లోతులో అన్వేషణ చేపట్టగలిగే సబ్‌మెర్సిబల్ వెహికల్.

# ముఖ్యమైన తేదీలు

## జులై 29, ఇంటర్నేషనల్ టైగర్ డే

పులుల సంరక్షణపై అవగాహనపై కల్పించే వార్షిక కార్యక్రమాలను చేపట్టేందుకు తరుచుగా ఇంటర్నేషనల్ టైగర్ డేగా వ్యవహరించే గ్లోబల్ టైగర్ డే ని జులై 29న నిర్వహించారు.

❖ 2010లో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో జరిగిన టైగర్ సమ్మిట్ సందర్భంగా దీనిని ప్రకటించారు.

**సంరక్షణ చర్యలు:**

❖ నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ ఎం-స్ట్రైప్స్ (మానిటరింగ్ సిస్టమ్ ఫర్ టైగర్స్ - ఇంటెన్సివ్ ప్రొటెక్షన్ అండ్ ఎకలాజికల్ స్టేటస్) అనే మొబైల్ మానిటరింగ్ సిస్టమ్‌ను ఆవిష్కరించింది.

❖ 'టి×2' అనే నినాదంతో పులల సంఖ్యను రెట్టింపు చేసేందుకు 2010 టైగర్ సమ్మిట్‌లో 13 పులల సంఖ్య కలిగిన దేశాలు నిర్ణయించాయి.

# పాలిటీ అండ్ గవర్నెన్స్

## జాతీయ వెనుకబడిన తరగతుల కమీషన్‌కు రాజ్యాంగ ప్రతిపత్తి

జాతీయ వెనుకబడిన తరగతుల కమీషన్ (ఎన్‌సిబిసి)కు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించే కీలకమైన బిల్లుకు లోక్‌సభ ఆగష్టు 2న ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.

❖ రాజ్యసభ ప్రతిపాదించిన సవరణల్ని తోసిపుచ్చుతూ 123వ రాజ్యాంగ సవరణ బిల్లును మూడింట రెండొంతులకు పైగా ఆధిక్యతతో ఆమోదించింది.

**ముఖ్యాంశాలు:**

❖ నేషనల్ కమీషన్ ఫర్ షెడ్యూల్డ్ క్యాస్ట్స్ (ఎన్‌సిఎస్‌సి - జాతీయ ఎస్సీ కమీషన్); నేషనల్ కమీషన్ ఫర్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ (ఎన్‌సిఎస్‌టి–జాతీయ ఎస్టీ కమీషన్) మాదిరిగానే బిసి కమీషన్‌కు రాజ్యాంగ హోదా లభించనుంది.

❖ బిల్లుకు అనుకూలంగా 406 మంది సభ్యులు ఓటు వేయగా వ్యతిరేకంగా ఎవరూ ఓటు వేయలేదు.

❖ సామాజిక న్యాయం - సాధికారత శాఖ మంత్రి థాపర్ చంద్ గెహ్లోట్ బిల్లుపై చర్చకు సమాధానం ఇస్తూ కమీషన్ సభ్యులతో ఒక మహిళను నియమించే విధంగా నిబంధనలను రూపొందించనున్నట్లు తెలియజేశారు.

❖ వివిధ రాష్ట్రాలలో సామాజికంగా విద్యాపరంగా వెనుకబడిన తరగతులను నిర్దిష్టంగా రాష్ట్రపతి నిర్ధరించవచ్చునని బిల్లు సూచిస్తుంది.

**నేపథ్యం - బిల్లులో పేర్కొన్న అంశాలు**

❖ 2017 ఏప్రిల్ 5న థావర్‌చంద్ గెహ్లోట్ (కేంద్ర సామాజిక న్యాయం సాధికారత శాఖ మంత్రి) 123వ రాజ్యాంగ సవరణ (రాజ్యాంగ బిల్లు 2017) బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు.

❖ ఇది జాతీయ వెనుకబడిన తరగతుల కమీషన్‌కు రాజ్యాంగ హోదా కల్పించేందుకు ఉద్దేశించింది.

**నిర్మాణం:**

❖ రాజ్యాంగ సవరణ బిల్లు ప్రకారం రాష్ట్రపతి చేత నియమించబడే ఐదుగురు సభ్యులతో ఉంటుంది. నిబంధనల ఆధారంగా వారి కాలపరిమితి, సేవలను రాష్ట్రపతి నిర్ణయిస్తారు.

**రాజ్యాంగ సవరణ బిల్లు ప్రకారం ఎన్‌సిబిసి విధులు:**

1) రాజ్యాంగ పరిధిలో వెనుకబడిన తరగతులవారికి కల్పించిన రక్షణలను ఎన్‌సిబిసి పర్యవేక్షిస్తుంది.
2) హక్కుల ఉల్లంఘనలకు సంబంధించిన నిర్దిష్ట పిర్యాదులను విచారిస్తుంది.
3) ఈ తరహా తరగతుల సామాజిక - ఆర్థిక అభివృద్ధి సూచనలు రూపొందిస్తుంది మరియు తగిన సలహాలను అందిస్తుంది.
4) వెనుకబడిన తరగతులవారి సామాజికంగా, విద్యాపరంగా ప్రభావితం చేసే విధానాంశాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్‌సిబిసి ని సంప్రదించాలి.
5) వెనుకబడిన తరగతులవారికోసం రక్షణల అమలుపై రాష్ట్రపతికి వార్షిక నివేదికను సమర్పించాలి. ఈ నివేదికలు పార్లమెంటు ముందు సంబంధిత రాష్ట్రాల శాసనసభల ముందు ఉంచుతారు.

**సివిల్ కోర్టు అధికారాలు:**

❖ ఈ రాజ్యాంగ సవరణ బిల్లు కింద వెనుకబడిన తరగతులకు సంబంధించి ఫిర్యాదుల విచారణలో ఎన్‌సిబిసి సివిల్ కోర్టు అధికారాలను కలిగి ఉంటుంది. అవి :
  1) ప్రజలను సమన్లు జారీ చేసి విచారించవచ్చు
  2) ఎటువంటి పత్రాలనైనా, రికార్డులనైనా తీసుకోవచ్చు.
  3) సాక్ష్యాలను సేకరించవచ్చు.

**ఎన్‌సిబిసి:**

❖ జాతీయ వెనుకబడిన తరగతుల కమీషన్ చట్టం - 1993 ప్రకారం ఎన్‌సిబిసి ని 1993 ఆగష్టు 14న కేంద్ర సామాజిక న్యాయం - సాధికారత మంత్రిత్వశాఖ పర్యవేక్షణలో ఏర్పాటు చేశారు.

❖ ఇంద్రాసాహ్ని తదితరులు కేంద్రంపై దాఖలు చేసిన రిట్ పిటిషన్లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు ఇది ఆవిర్భవించింది.

❖ ఓబీసీల జాబితాలో కులాలను చేర్చాలంటూ / తొలగించాలంటూ వచ్చిన అభ్యర్థనలను, జాబితాపై వచ్చే ఫిర్యాదులను పరిశీలించడం కమీషన్ ప్రధాన విధి.

❖ కేంద్ర ఓబీసి జాబితాలో 5వేలకు పైగా కులాలు ఉన్నాయి. వెనుకబడిన, బాగా వెనుకబడిన, అత్యంత వెనుకబడిన అనే మూడు వర్గాలుగా ఓబీసీల ఉపవర్గీకరణ జరగాలని ఎన్‌సిబిసి ఇదివరకే సిఫార్సు చేసింది.

**ఆర్టికల్ 338బి:**

❖ 2017లో ఎన్‌సిబిసి బిల్లును లోక్‌సభ ఆమోదించిన అనంతరం రాజ్యాంగంలో ఆర్టికల్ 338బిని చేర్చారు.

- ఎన్‌సిఎస్‌సి, ఎన్‌సిఎస్‌టిల గూర్చి 338, 338ఎ ఆర్టికల్ వివరిస్తాయి.

**నిర్మాణం:**

- చట్టంలోని సెక్షన్3 కమీషన్ ఐదుగురు సభ్యులను కలిగి ఉండాలని పేర్కొంది.
  - ఛైర్మన్ – సుప్రీంకోర్టు లేదా హైకోర్టు జడ్జి అయి ఉండాలి.
  - మెంబర్ సెక్రటరీ– భారత ప్రభుత్వ కార్యదర్శి హోదాలోని కేంద్ర ప్రభుత్వ అధికారి.
  - సభ్యులు (3) – ఒకరు సామాజిక వేత్త; ఇద్దరు వెనుకబడిన తరగతుల అంశాల గూర్చి విస్తృత పరిజ్ఞానం కలిగినవారు.
  - వీరి పదవీకాలం మూడు సంవత్సరాలు.
- ఛైర్‌పర్సన్ – జస్టిస్ మంగోలా ఈశ్వరయ్య
- సెక్రటరీ – ఎ.కె.మంగోత్రా
- సభ్యులు – ఎస్.కె.ఖార్వేంతన్, ఎ.కె.శైని, షకీల్ –ఉల్–జమాన్ అన్సారీ.

# సామాజికాంశాలు

## సెక్షన్ 497 - సమానత్వ హక్కుకు విరుద్ధం

పరాయి పురుషుడి భార్యతో వివాహేతర సంబంధాల విషయంలో సెక్షన్ – 497 ఏకపక్షంగా ఉందనే, రాజ్యాంగం ప్రసాదించిన సమానత్వ హక్కుకు ఇది విరుద్ధమని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. వివాహితులైన స్త్రీని, పురుషుడిని ఈ చట్టం భిన్నంగా చూస్తోందని, ఇది నిస్పష్టంగా కనిపిస్తోందని పేర్కొంది.

**ముఖ్యాంశాలు:**

- పరాయి వివాహిత స్త్రీని పురుషుడితో సంబంధం పెట్టుకునే విషయం ఆమె భర్త సమ్మతి లేదా అర్ధాంగీకారంపై ఆధారపడి ఉంటుందని చెప్పడం వివాహిత మహిళను సొంత ఆస్తి / గృహోపకరణంగా చూడటమేనని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని అయిదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం అభిప్రాయపడింది.
- రాజ్యాంగపరంగా సెక్షన్ 497 చెల్లుబాటుపై దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం పై విధంగా వ్యాఖ్యానించింది.

**సెక్షన్ 497:**

- మరో పురుషుడి భార్య అని తెలిసీ ఆ పురుషుడి సమ్మతి లేకుండా సదరు స్త్రీతో లైంగిక చర్యలో పాల్గొంటే అది అత్యాచారం కాకపోతే దాన్ని వ్యభిచార నేరంగా పరిగణించాల్సి వస్తుంది.
- దీనికి పాల్పడిన పురుషుడికి, 5 ఏళ్ళ వరకూ జైలుశిక్ష, జరిమానా విధించవచ్చు. అయితే ఈ కేసులో స్త్రీని మాత్రం సహాయకారిగా శిక్షించటానికి లేదు.

# పాలిటీ అండ్ గవర్నెన్స్

## మెరుగైన న్యాయపాలనకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలు

దేశవ్యాప్తంగా కోర్టుల నిర్వహణను మెరుగుపరిచి మెరుగైన సేవలను అందించేందుకు వీలుగా పలు చర్యలు చేపట్టాలంటూ రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలను జారీచేసింది.

**మార్గదర్శకాలు:**

- న్యాయస్థాన సముదాయాల్లో సీసీ టీవీలు
- వీడియో టెలికాస్ట్ ద్వారా విచారణకు ఏర్పాట్లు
- జైళ్ళతో అనుసంధానం తదితర సదుపాయాల కల్పన.
- కోర్టు మాస్టర్లుగా ఎంబీఏ పట్టభద్రుల నియామకం.
- తదనుగుణంగా అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనకు ఓ కమిటీని ఏర్పాటు చేయాలనీ హైకోర్టు అధికారి, న్యాయశాఖ కార్యదర్శి ఇందులో సభ్యులుగా ఉండాలనీ సూచిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు ఆదేశాలిచ్చింది.

# డిఫెన్స్ అండ్ సెక్యూరిటీస్

## సూపర్ సోనిక్ నిరోధక క్షిపణి పరీక్ష విజయవంతం

శత్రు క్షిపణులను నాశనం చేసే సూపర్‌సోనిక్ నిరోధక క్షిపణి పరీక్ష విజయవంతమైంది.

- స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన దీనిని అడ్వాన్స్‌డ్ ఎయిర్ డిఫెన్స్ (ఎఏడి) గా పిలుస్తున్నారు.
- అబ్దుల్‌కలాం దీవి నుంచి ఆగష్టు 2న దీన్ని ప్రయోగించారు.
- భిన్న అంచెల బాలిస్టిక్ క్షిపణి వ్యవస్థను సిద్దం చేసే క్రమంలో భాగంగా దీన్ని అభివృద్ధి చేశారు.
- ఉపగ్రహ దిక్సూచీ వ్యవస్థతో ఈ క్షిపణిని అనుసంధానించారు.
- ఘన ఇంధనంతో దూసుకెళ్లే ఎఏడి 15 నుంచి 25 కి.మీ. ఎత్తులో ఎదురుగా వచ్చే క్షిపణులను అడ్డగించగలదు.

## నౌకాదళ తేజస్ పరీక్ష విజయవంతం

దేశీయంగా అభివృద్ధి చేసిన తేలికపాటి యుద్ధ విమానం తేజస్ నౌకాదళ వెర్షన్‌ను ఆగష్టు 2న విజయవంతంగా పరీక్షించారు.

- యుద్ధవాహక నౌకనుంచి టెకాఫ్ కావడం, ఆ తర్వాత హుక్ వ్యవస్థ సాయంతో సురక్షితంగా ల్యాండ్ కావడం వంటి పరీక్షల్ని పూర్తి చేశారు.
- దీంతో ఈ సామర్థ్యం కలిగిన అమెరికా, రష్యా, చైనా, యూరప్‌ల సరసన భారత్ చేరింది.
- యుద్ధ విమానం నౌకపై దిగే సమయంలో దాని వేగాన్ని అదుపు చేయడానికి ఉండే అరెస్టర్ హుక్ సిస్టమ్‌ను ఈ సందర్భంగా విజయవంతంగా పరీక్షించారు.
- భారత వాయుసేన (ఐఎఫ్) ఇప్పటికే 40 తేజస్ యుద్ధ విమానాలకోసం హెచ్‌ఎఎల్‌కు ఆర్డర్ ఇచ్చింది.